COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

**తేది : 04 మార్చి, 2022.**

**శ్రీయుత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి వర్యులు,
ఆంధ్రప్రదేశ్.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ముఖ్యమంత్రిగారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : యడవల్లి దళిత రైతులకు న్యాయం చేయాలని కోరుతూ....**

**రిఫరెన్సు : 08.09.2021న నాటి సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి పి.మధుగారి ఉత్తరానికి కొనసాగింపు.**

**అయ్యా,**

గుంటూరు జిల్లా చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామంలో "వీకర్ సెక్షన్ ల్యాండ్ కాలనైజేషన్ సొసైటి" 1975 నుండి పని చేస్తున్నది. ఇందులో 120 దళిత, గిరిజన కుటుంబాలు ఉన్నాయి. వీరిలో ఒంటరి మహిళలు కూడా ఉన్నారు. వారికి ప్రభుత్వం 3 ఎకరాల చొప్పున 416 ఎకరాల భూమి కేటాయించింది. అప్పటి నుండి ఈ భూములను సాగు చేసుకుని వారు జీవిస్తున్నారు. ఈ భూముల్లో గ్రానైట్ ఉన్నదని దళిత, గిరిజన రైతులతో ఎలాంటి సంప్రదింపులు చేయకుండా ప్రభుత్వం జి.వో. ఇచ్చి ఈ భూములను మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు కేటాయించింది.

2013 భూసేకరణ చట్టప్రకారం పర్యావరణ సామాజిక పరిస్థితి అంచనా వేసి గ్రామసభ ద్వారా ప్రజాభిప్రాయాన్ని తీసుకున్న తరువాతే ఏ నిర్ణయమైనా చేయాలి. కానీ తద్విరుద్ధంగా ఎవరితోనూ సంప్రదించకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో పోలీస్ పికెట్ పెట్టి భయకంపిత వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. అధికారులకు తమ గోడు వినిపించుకునేందుకు కూడా అవకాశం ఇవ్వడంలేదు. సొసైటి విషయంలో కోర్టుకు వెళ్ళిన వారిపై కూడా కేసు ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చి కేసు ఉపసంహరించుకునేలా చేశారు. సాగు చేసుకుంటున్న రైతులను భూముల్లోకి రానివ్వడం లేదు. తమకు రక్షణ కల్పించాలని పోలీసులను కోరినా ఎలాంటి ఫిర్యాదులు స్వీకరించడం లేదు. తక్షణం పోలీసు నిర్బంధాన్ని ఆపాలి.

ప్రజాభిప్రాయంతో నిమిత్తం లేకుండా ఎకరానికి రు.8,33,000/- చొప్పున 3 ఎకరాలున్న కుటుంబానికి 25 లక్షలు చొప్పున పరిహారం ఇచ్చారు. కానీ ఇదే గ్రామంలో ఇళ్ళస్థలాల కోసం ఎకరా 26 లక్షలు చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేసింది. దీని ప్రకారం రైతులు చాలా పెద్దయెత్తున నష్టపోయారని విదితమవుతోంది. ఈ భూములపై ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు ఎలాంటి పునరావాసం కల్పించలేదు. నష్టపరిహారం ఇవ్వలేదు. చట్ట ప్రకారం మార్కెట్ విలువపై 2.5 రెట్లు పరిహారం చెల్లించాలి. వ్యవసాయ కూలీలకు 5 లక్షల పునరావాస పరిహారం చెల్లించాలి.

లబ్ధిదారులను గుర్తించడంలో అనేక అవకతవకలు జరిగాయి. దీనిని అరికట్టడానికి లబ్ధిదారుల జాబితాను వెంటనే బహిరంగ పరచాలి. గ్రానైట్‌పై కన్నేసిన కొన్ని స్వార్థపర శక్తులు పేద దళిత, గిరిజనుల భూములను ఆక్రమించి లాభపడాలని చూస్తున్నారు. అధికారుల చర్యలు వీరికి తోడ్పడేవిగా ఉన్నాయి. కో-ఆపరేటివ్ సొసైటి భూముల విషయంలో 9/77 చట్ట ఉల్లంఘన జరిగింది. లబ్ధిదారుల పేరుతో వచ్చిన చెక్కుల్ని కొందరు మోసగించి డబ్బులు తీసుకున్నారు. కనుక తక్షణం ఈ భూముల వ్యవహారంపై విచారణ జరిపి దళిత, గిరిజన పేద రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

**విప్లవాభివందనములతో...**

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి